సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 15, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

# మధర్ డెయిరిని లాభాల బాటలో తీసుకురావాలి

## - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃమధర్ డెయిరికి నూతన అధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధు సూదన్ రెడ్డి. ఈ సందర్బంగా మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కార్యక్రమములో పాల్గోని మాటలాడుతు మధర్ డెయిరిని లాభాల బాట లో తీసుకురావాలని కోరారు. పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని సూచించారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి



**నిఘా నీడలో శోభాయాత్ర పర్యవేక్షణ**

**నల్గొండ పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్**

**నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి**

**నల్గొండ డిఎస్పీ కొలను శివరాంరెడ్డి**

*నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుంటుందని నల్గొండ డిఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రధానరహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలతో పాటు ప్రత్యేక పోలీస్ నిఘా పెట్టినట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని గణేష్ విగ్రహాల మండపాలకు జీయో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నెంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేశామని 9 అడుగుల పైబడిన విగ్రహాలు 14వ మైలు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయనైనది అని పేర్కొన్నారు. సోమవారం ప్రజలకు, వాహనదారులకు శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా శోభాయాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగిందని వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభాయాత్రకు నిర్ధేశించిన మార్గం ద్వారా వెళ్తూ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీస్ వారికి సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# నిఘా పర్యవేక్షణలో నిమజ్జన యాత్ర



**- జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

**- 950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**

**- జిల్లా వ్యాప్తంగా 4831 విగ్రహాల ఏర్పాటు**

**- నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు**

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుంది అని జిల్లా యస్.పి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు.నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడు గులలోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది.9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.

**సిసిటివి కెమెరాల పర్యవేక్షణలో శోభ యాత్ర**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1660 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

**నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి**

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్, 14వ మైలు రాయి,

# ప్లాస్టిక్ నిషేధం ఎక్కడో...?

**- ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు ఎక్కువగా వినియోగిస్తున్న ప్రజలు**


**- నిపుణుల మాటలు పెడచెవిన పెడుతున్న ప్రజలు**

**- సైంటిస్టులు ప్లాస్టిక్ వాడవద్దని హెచ్చరిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోని వ్యాపారస్తులు**

**- చూసి చూడనట్టుగా వదిలేస్తున్న అధికారులు**



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నిత్య జీవితంలో ప్లాస్టిక్‌ను వాడవద్దని ప్రభుత్వాలతో పాటు శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నప్పటికీ ప్రతిరోజు నిత్యజీవితంలో ప్లాస్టిక్కు అత్యధిక ప్రజలు వాడుతూ అనారోగ్యాల పాలవు తున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంతో పాటు నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం, జిల్లాలోని ప్రతి పట్టణ గ్రామీణ ప్రాంతాలలో విపరీతంగా ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు కవర్లు వినియోగం ఎక్కువగా ఉంది. ప్రతి దుకాణాలలో పండ్ల బండి వద్ద కూరగాయల మార్కెట్లో ప్రతి ప్రదేశంలో ప్లాస్టిక్ లేని వ్యాపారం వినియోగం లేదని చెప్పవచ్చు. చాయి బండిల వద్ద గాజు గ్లాసులు స్థానంలో కాగితపు కప్పులు వచ్చి మనుషుల ప్రాణాలకు పర్యా వరణానికి హాని కలిగిస్తున్నాయి.. చాయి కాఫీ వేడి పదార్థాలను గాజు గ్లాసుల్లో ఇచ్చేవారు కాలం మారిన కొద్ది వీటి స్థానంలో ప్రతి ఒక్క హెూటల్ టీ స్టాల్‌లో డిస్పోసల్ గ్లాసుల వినియోగం ఎక్కువైంది. ఈమధ్య కాలంలో ఎక్కువ శాతం ప్రజలు పేపర్ గ్లాసులో పానీయాలు త్రాగడానికి మక్కువ చూబుతున్నారు. వీటిలో వేడి వేడి చాయి కాఫీలాంటి పదార్థాలు తీసుకుంటే అనారోగ్య సమస్యలు చాలా వస్తున్నాయి అని నిపుణులు చెప్తు న్నారు. ఈ పేపర్ గ్లాసుల వినియోగం ద్వారా మనిషి ఆరోగ్యం తెలియ కుండా క్షీణిస్తుంది పేపర్ మీద నీళ్లు పడితేనే అదే తడి అయ్యి చినిగి పోతుంది కానీ చాయ్ హెూటల్స్‌లో వాడే డిస్పోసల్ గ్లాసుల్లో వేడివేడి పదార్థాలను పోసిన కానీ కొద్ది సమయం వరకు గట్టిగా ఉంటున్నాయి ఇలా ఉండడానికి గల కారణాలు అనేకం ఉంటున్నాయి ఈ క్లాసులో తయారీలో ప్లాస్టిక్ కొన్ని రసాయనాలు పూతలని వేస్తున్నారు.ఇలా వాడ టం మూలంగా ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్నాయి అని వైద్యు లు తెలుపుతున్నారు. ఒకప్పుడు గాజు గ్లాసులను మట్టి స్టీల్ గ్లాసులను వినియోగిస్తే కానీ ఈ కాలంలో స్టైల్ కోసం పేపర్ గ్లాసులు వినియోగి స్తున్నారు. ఇలా వినియోగించడం ద్వారా వచ్చే రోగాలను ప్రజలు గ్రహించ లేకపోతున్నారు అధిక ఉష్ణోగ్రతలతో పోసిన వేడి పదార్థాలను ఈ డిస్పో సల్ కప్పుల్లో పోస్తే వాటిలో ఉన్న ప్లాస్టిక్ లాంటి పదార్థాలు రసయనాలు కరిగి మానవ శరీరంలోకి వెళ్లి అనేక జబ్బులకు దారితీస్తున్నాయి. వీటిల్లో తాగడం ద్వారా చిన్నచిన్న సూక్ష్మ కణాలు శరీరంలోకి చేరి జబ్బులకు దారితీస్తున్నాయి. వీటిలో తాగడం మూలంగా గుండె జబ్బులు క్యాన్సర్ కారకాలు జీర్ణం కోశ సమస్యలు పేగు అల్సర్లు లాంటి ప్రమాదకరమైన జబ్బులను దారితీస్తాయని కొన్ని పరిశోధనలలో తెలుస్తున్నాయి. ఉష్ణోగ్ర తలు ఎక్కువైతే పేపర్ క్లాసుల్లో చల్లని పదార్థాలను తాగితే ఏమి కాదు అని పరిశోధకులు అంటున్నారు. కానీ ఎక్కువ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటితే వేడి పదార్థాలు వంటివి ఈ పేపర్ క్లాసులు తాగితే వీటిలో ఉండే సూక్ష్మ కణాలు కడుపులోకి చేరి పొట్టల్లో ఒక పూతగా మిగతా 2లో



# నాగార్జునసాగర్‌లో నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ జలాశయం ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం నుండి సాగర్ జలాశయానికి శనివారం 77,658 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో సాగర్ డ్యాం ప్రాజెక్టు అధికారులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాలుగు గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాగా నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగులకు గాను 590 అడుగుల నీటిమట్టాన్ని జలాశయంలో మెయింటెన్ చేస్తున్నారు. గరిష్ట స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను 312 టీఎంసీలకు సమాన స్థాయిలో ఉంచుతూ వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువ ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ ద్వారా 3667 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 29,191 క్యూసెక్కుల నీటిని విద్యుత్ అవసరాల నిమిత్తం వాడుతున్నారు. ఇక ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని హైదరాబాద్ జంట నగరాలకు తాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి 77,658 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, అంతే పరిమాణంలో అవుట్ ఫ్లోగా 77,658 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని ఎన్ఎస్పి అధికారులు పేర్కొన్నారు.

# ఊట్కూరులో దేవాలయం నిర్మాణంనకు గ్రామ ప్రజలు సహకరించాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామంలో శివాంజనేయ దేవాలయం పునఃనిర్మాణంనకు గ్రామంలోని భక్తులు, ప్రజలు అందరు సహకరించాలని గ్రామ పెద్దలు తీర్మానణించారు. శనివారం దేవాలయం పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు రంగు ముత్యంరాజు అధ్యక్షతన గ్రామంలోని మాజీ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అన్నీ కుల సంఘాల పెద్దలతో దేవాలయం ఆవరణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పురాతన దేవాలయం స్థానంలో నూతన దేవాలయం, దజస్తంభం నిర్మాణం చేయడం శుభ పరిణామం అని అన్నారు. గ్రామంలోని ప్రజలు అందరు సమైక్యంగా దేవాలయ నిర్మాణంలో పాలు పంచుకోవాలని కోరారు. ఆర్థిక వనరుల సమీకరణకు అందరు కృషి చేయాలనీ, ఎక్కవ మొత్తంలో నిధులు సమాకుర్చుకొని అద్భుతమైన దేవాలయం నిర్మించుకోవాలని, బొడ్రాయిని పునః ప్రతిష్ట జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు భూపతి యాదయ్య, అన్నేబోయిన సుధాకర్, వేముల అశోక్, వేముల లింగయ్య, గ్రామ పెద్దలు వేముల రాంచంద్రు, బిష్మా రెడ్డి, కుర్ర లింగయ్య, రావుల రామచద్రయ్య, వేముల ఇద్దయ్య,పరుశరాములు, కప్పల నారాయణ, మేడిపల్లి వెంకన్న, శేఖరయ్య, అక్కేనాపెల్ని సైదులు, శీలం శంకర్, వేముల సోమయ్య, అంబరేష్, రావుల శ్రీను, సత్తయ్య, పాకాల సతీష్, మినయ్య, రామలింగయ్యతో పాటు దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# మదర్ డైరీ చైర్మన్‌ను ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



రాజపేట, మేజర్‌న్యూస్ : మదర్ డైరీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డిని శనివారం రాజపేట కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలరాజు గౌడ్,మాడోత్ విఠల్ నాయక్,మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి,మోత్కుపల్లి ప్రవీణ్,మసిరెడ్డి సురేందర్ రెడ్డి,రాంజీ నాయక్, తదితరులున్నారు.

# వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

కోదాడ, మేజర్‌న్యూస్ : వరద బాధితులకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరు




సహకరించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు మేము సైతం అంటూ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులచే శనివారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. విరాళాల కొరకు తమ వద్దకు వచ్చే విద్యార్థులకు సహకరించాలని కోరారు. సేకరించిన విరాళాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహాయా నిధికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజీలో ఘనంగా "హిందీ దివస్" వేడుకలు



చండూరు, మేజర్‌న్యూస్ : స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొన్నారు. భారత స్వతంత్ర సంగ్రామంలో హిందీ భాషా పోషించిన పాత్ర, హిందీ జాతీయ భాషగా గుర్తింపబడటానికి గల ఆవశ్యకత, కారణాలు గురించి తెలిపారు. మనమందరం హిందీ భాష నేర్చుకోవాల్సిన అవసరం గురించి ఆయన వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు తయారు చేసిన హిందీ భాషా విశిష్టతను తెలియచేసే వివిధ అంశాలను ప్రదర్శనగా వారు ఏర్పాటు చేసారు. ఉత్తమ ప్రదర్శనకు బహుమతులు అందజేసారు. హిందీ భాషా అధ్యాపకులను అందరినీ ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎం.డి.నజీరుద్దీన్, కృష్ణయ్య, రాధిక, విజయ కుమారి, పుత్లీ బేగం, సంధ్యా రాణి, యాదయ్య, యాదగిరి, గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి ఎస్ఎఫ్ఐ నివాళి



తిరుమలగిరిసాగర్, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తిరుమలగిరి మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాజీ ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు సీతారామ్ ఏచూరికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్ కోరే రమేష్ మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో స్టూడెంట్స్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అనేకసార్లు గెలిచి అప్పటి వైస్ ఛాన్సలర్ ఇందిరాగాంధీని తన పదవికి రాజీనామా చేయించిన నాయకుడు సీతా రాం ఏచూరి అనీ కొనియాడారు. ఏచూరి మరణం విద్యార్థి లోకానికి ఈ దేశానికి తీరని లోటుగా అభివర్ణించారు. అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాలి అని అన్నారు. ఆయన పోరాటపట్టి మనం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఈ విద్యార్థులకు సూచించారు. జవహర్‌లాల్ నెహ్రు విశ్వవిద్యాలయం ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సంపాదించి అమర్త్యసేన్ శిష్యుడిగా అంచేలు అంచెలు ఎదిగి ఈ దేశానికి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడుగా ఎదిగారని అతని మరణం కమ్యూనిస్టు ఉద్యమనికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీ, గోపి, బ్రమ్మి, నవీన్ రెడ్డి గౌతమ్, సిరి, మనీషా రోజా సరిత పాల్గొన్నారు.

# సీనియర్ కళాకారుడికి శ్రద్ధాంజలి



పాలకీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో పౌరాణిక సాంఘిక నాటక కళాకారుడు కురాపాటి వెంకటేశ్వర్లు మరణించటం జరిగింది. ఆయన రామాంజనేయ యుద్ధం శ్రీకృష్ణ రాయబారం చింతామణి సత్య హరిశ్చంద్ర పలు నాటకాలు ప్రదర్శించి అందరి అభిమానాన్ని మన్ననలు పొందారు. ఇట్టి కార్యక్రమంలో పౌరాణిక నాటక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, షేక్ ముస్తఫా, శివ, వెంకట్రాం పాల్గొన్నారు.

# ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన దొమ్మేట నాగరాజును బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలసి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ నాగరాజు బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులతో మాట్లాడుతూ మండలంలో ఏలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, నాయకులు బత్తుల యాదగిరి, బుంగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిఘా పర్యవేక్షణలో నిమజ్జన యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్, దయ్యాలగండి, అడవిదేవులపల్లి, దేవరకొండ కొండబీమనపల్లి, డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

***పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్***

సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు, వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

***16వ తేదీ సోమవారం రోజున పట్టణ కేంద్రంలోకి వచ్చే ప్రజలకు విజ్ఞప్తి..***

- జెఎం గౌడ్ ఎక్స్ రోడ్డు హాలియ - దేవరకొండ వచ్చే వాహనదారులు హైద్రాబాద్‌కు ఈద్గా వయ మునుగోడు బై పాస్ మీదుగా మళ్ళించనైనది.
- హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్‌పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది.
- మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్, నార్కట్‌పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.

***నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది***

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 28 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు, 620 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, ఏఆర్ సిబ్బంది 250 మంది ట్రైనీ కానిస్టేబుళు బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

***శోభయాత్రలో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు***

1) శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి.
2) గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహనాలను చెకప్ చేయించుకోవాలి.
3) మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు, మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును, మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసికొనబడును.
4) డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు.
5) టపాకాయలు కాల్చరాదు.
6) మహిళలు, విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు.
7) ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
8) నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు.
9) ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి.

***నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు***

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రానికి చెందిన కోరంత మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారి గౌడ్ పరామర్శించి 50 కిలోల బియ్యం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, కృష్ణ, లింగం, లక్ష్మయ్య, కనకయ, సత్యం, అవినాష్, కరుణాకర్, సత్యం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీ కొట్టిన అంబులెన్స్

### ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు



మిర్యాలగూడ, మేజర్ న్యూస్ : అజా గ్రత్తతో టిప్పర్ నడిరోడ్డుపై నిలిపి ఉంచడం వలన వెనక నుంచి వచ్చిన అంబులెన్స్ గట్టిగా ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన సునీత గతవారం రోజుల క్రితం నెల్లూరు బంధువుల ఇంటికి వెళ్ళింది. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో డయాలసిస్ కోసం చౌక్కా శివకుమార్, సుబ్బమ్మ, కొండేటి సునీల్‌తో కలిసి అంబులెన్స్‌లో డ్రైవర్‌తో కలిపి మొత్తం ఐదుగురు నెల్లూరు నుంచి హైదరాబాదుకు బయలుదేరారు. కాగా మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలోకి రాగానే అజాగ్రత్తగా టిప్పర్ను నడిరోడ్డుపై నిలిపి ఉంచడంతో అంబులెన్స్ వేగంగా వచ్చి టిప్పర్ వెనక నుండి బలంగా ఢీకొట్టింది. దీంతో నెల్లూరుకు చెందిన అంబులెన్స్ డ్రైవర్ మధ్యాహ్నం రాకేష్ (24) అక్కడికక్కడే మృతి చెందగా, డయాలసిస్ పేషెంట్ సునీతకు బలమైన గాయాలు కావడంతో హైదరాబాద్ తరలించి, మిగిలిన వారిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తరలించారు. బయటకు తీయడం కోసం జెసిబి ఉపయోగించినట్లు స్థానికులు తెలిపారు.

## ప్లాస్టిక్ నిషేధం ఎక్కడో...?

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడతాయి. ఇలాంటి వాటిల్లో ఎప్పుడూ ఒకసారి తాగితే ఏమి కాదు కానీ ప్రతిరోజు తాగితే వారిపై జబ్బులకు దారి తీసే అవకాశం ఉంది. అంతేకాకుండా హోటలలో కర్రీ పాయింట్‌లో ప్లాస్టిక్ కవర్లను వేడి వేడి మటన్ చికెన్ కూరలతో పాటు బిర్యానీలు అన్నం తదితర వాటిని కవర్లో పెట్టి ఇవ్వడంతో ఆ వేడి ద్వారా ప్లాస్టిక్ కర్రీ ఆహారం కలుస్తమవుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. కవర్లు వాడవద్దని అధికారులు హెచ్చరించిన షాపులలో తనిఖీలు చేసిన మళ్లీ కొద్ది రోజుల తర్వాత కవర్లతో పాటు క్లాసులు తదితర ప్లాస్టిక్ వస్తువులు యధావిధిగా క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. ఇకనుంచైనా పేపర్ గ్లాసులలో తాగడం మానేసి వెనుకటి రోజులలో తాగినట్లు గాజు, మట్టి, స్టీలు, పాత్రలు వినియోగించవచ్చని తెలుపుతున్నారు. కర్రీలు, బిర్యానిలు కూరగాయలతో పాటు తదితర నిత్య జీవితంలో కవర్లను వాడవద్దని అనారోగ్యం పాలు కావద్దని పలువురు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లను క్లాసులను తదితర ప్లాస్టిక్ వస్తువులను పూర్తిస్థాయిలో నిషేధించి ప్రజలు వాడకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన మంగ శ్రీను పాడి ఆవు మేత మేస్తూ శనివారం ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. పాడి ఆవు విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : క్రిమిసంహారకముందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన పులిగిల్ల గ్రామం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన రూపాని సత్తయ్య (56) హార్వెస్టర్ వాహనంపై శ్రీరాం ఫైనాన్స్ మోత్కూర్ బ్రాంచ్ లో అప్పు తీసుకున్నాడు. వరి కోతల సీజన్ లేకపోవడంతో నెలసరి వాయిదాలు బకా యి పడ్డాయి. దీంతో సంబంధిత బ్రాంచ్ ఏజెంట్లు సత్తయ్యను డబ్బులు కట్టమని వేధించి, వాహనాన్ని సీజ్ చేయడంతో మనస్థాపానికి గురై గురువారం క్రిమిసం హారక (గడ్డిమందు) సేవించాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు నీమ్స్ ఆసుపత్రికి తరలిం చగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

### బెల్ట్ షాప్‌లు నిర్మూలనకు

## కోతులారంలో ర్యాలీ, ముగ్గురికీ సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోతులారం గ్రామంలో బెల్ట్ షాప్‌లను నిర్మూలించాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ట్ షాప్ బంద్ చెయాలని నిర్వాహకులకు ముగ్గురికి సన్మానం చేశారు. ఎవరైనా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. బెల్ట్ షాప్ లను నిర్మూలించిన గ్రామాలకు మునుగోడు ఎంఎల్ఏ 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తూరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు, తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొలగోని సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ వట్టికోటి శేఖర్, తాజా మాజీ సర్పంచ్ లు జాల వెంకన్న, నిర్యాల వెంకన్న, పాలకూరి యాదయ్య, కోతులారం గ్రామ శాఖ ఏపూరి యాదయ్య, గుర్జ నర్సింహా, కొండూరి నర్సింహా, గుండు రవి, జాజుల మాలేష్, కర్నాటి అంజయ్య, జాల బచ్చి ప్రసాద్, కర్నాటి వెంకటేష్, జాజుల వెంకటేష్, కందుల రవికుమార్, సిద్ధగోని సాయి, పోలీస్ సిబ్బంది ఏళ్ల రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల

### 38 వేల రూపాయలు విలువగల 365 లైబ్రరీ పుస్తకాలు అందించిన నెల్లూరు స్వచ్ఛంద సంస్థ

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : సమగ్ర అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మండల విద్యాధికారి బాలాజీనాయక్ పేర్కొన్నారు. విజ్ఞాన ప్రచురణలు.. నెల్లూరు అను స్వచ్ఛంద సంస్థ చే 38 వేల రూపాయలు విలువగల 365 లైబ్రరీ పుస్తకాలు పాఠశాలకు అందించిన సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. భారతీయ శాస్త్రవేత్తలు రచయితలు జాతీయ నాయకుల జీవిత విశేషాలతో పాటు శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానమును పెంపొందించే అనేక పుస్తకాలు లైబ్రరీ నందు అందుబాటులో ఉంచి ప్రతి విద్యార్థి రోజు ఒక పిరియడ్ పుస్తక పఠనం చేసే విధముగా ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులు పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి రేకెత్తించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరుచుటకు ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికలు తయారుచేసి బోధనోపకరణాలు, డిజిటల్ తరగతుల ద్వారా సులభతరంగా విద్యార్థులకు పాఠ్యాంశాలు అవగాహన కలిగే విధంగా అభ్యసన ప్రక్రియలు అమలు పరచాలని కోరారు. విద్యార్థుల డైరీలలో రోజువారి ఇంటి పని ఇస్తూ నోట్ బుక్కులు ప్రతిరోజు పరిశీలించి మెరుగుకు సూచనలు చేయాలని కోరారు. సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లైబ్రరీలను విరివిగా వినియోగించాలని పేర్కొన్నారు. బాలికలకు టై బెల్ట్ గుర్తింపు కార్డులు అందించామని ఉపాధ్యాయులు కూడా గుర్తింపు కార్డులతో తరగతి గదులలో హాజరుకావాలని పేర్కొన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టాలెంట్ టెస్టులో 10వ తరగతి విద్యార్థిని ఎస్ లేపాక్షి ప్రథమ స్థానం పొందారని, రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు పాఠశాల నుండి ఏకాంబేశ్వరి, ఎస్.కె అలీరా, శృతి, దోహిత, జ్యోత్స్న, భాగ్యశ్రీలు ఎంపిక కాబడినారని వారిని అభినందించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడను అన్ని వసతులు సమకూర్చి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థినిలందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా కార్యాచరణ ప్రణాళిక అమలు పరుస్తున్నామని ఇటువంటి పాఠశాలలను ప్రోత్సహించుటకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు జహంగీర్‌ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ః ఆలరు పట్టణానికి చెందిన జర్నలిస్టు జహంగీర్‌సతీమణి యాస్మిన్ ఇటివల గుండె పోటుతో మరణించడంతో శనివారం టిజెయూ జిల్లా అధ్యక్షులు యండి షానూర్ బాబా పరామార్శించినారు. ఈ సందర్బంగా మాటలాడుతు నీరుపేద కుటంబానికి చెందిన జర్నలిస్టు జహంగీర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, ఆలేరు మండల ప్రదాన కార్యదర్శి గంగాధరి శ్రవిణ్ కుమార్ పాల్గోన్నారు.

## నేడే స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మ

భువనగిరి, మేజర్‌న్యూస్ ః బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి దశదిన కర్మను ఆదివారం ఉదయం భువనగిరి పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారని భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్, పట్టణ ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి తెల్పారు. ఈ సందర్బంగా ఈ కార్యక్రమమునకు కల్వకుంట్ల తారాక రామారావు, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గోంటున్నారని, అందుకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోన్ని విజయవంతం చేయాలని కోరారు.

సూర్య



# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు, అన్నదానాలు



చండూర్, మేజర్‌న్యూస్ : చండూర్ రాజీవ్ చౌక్ గణనాధుని పూజా కార్యక్రమం నిర్వహించిన యాదవ సంఘం జిల్లా ప్రధాన దొటి యాదయ్య యాదవ్. స్వామి వారి పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా నిర్వహించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంచుకోవాలని అలాగే ఆధ్యాత్మిక చింతను కలిగి ఉండడంతో పాటు భక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నిరంజన్ పంతులు, సీనియర్ జర్నలిస్ట్ తండు నాగార్జునసాగర్ గౌడ్, పందుల సత్యం గౌడ్, జర్నలిస్ట్ జక్కల నాగరాజు యాదవ్, కొంపెల్లి అచ్చాల్ గౌడ్, దోటి శీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** మండల పరిధిలోని కొత్త అప్పన్నపేట గ్రామంలో, రామాలయం గుడి



వద్ద ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎస్సై చలికంటి నరేష్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, అన్నప్రసాదాన్ని ప్రతి ఒక్కరూ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గణేషుని ఆశిస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని,అందరూ భక్తి భావంతో మెలగాలని  కోరారు.

***బీబీనగర్ :*** గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో ఫ్రేండ్స్



యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశునికి శనివారం మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేశుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్, బెండె ప్రవీణ్, సామల వేణు, టంటం రఘు, గోరుకంటి నరేష్, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్ యాదవ్, మహేష్, నరేష్, గణేష్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

***బీబీనగర్ :*** అన్నిదానాల కన్నా అన్నదానం చాల గొప్పదని మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి అన్నారు.గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలపరిధి రంగాపురంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేశుని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు దాతరి రవి, పంజాల సురేష్ గౌడ్,బెండె ప్రవీన్,సామల వేణు,టంటం రఘు,గోరుకంటి నరేష్,మంగ లింగేష్,పొట్ట అంజి,రొడ్డ శ్రీనివాస్,సంతోష్,రాజి రెడ్డి,కాసుల మహేష్ గౌడ్,కాసుల జంగయ్య గౌడ్,తాళ్ల రాజశేఖర్ గౌడ్,నరేష్,జంగా రెడ్డి,శ్రీకాంత్,,సంపత్,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** మండలంలోని పెర్కకొండారంలో శ్రీరామ యూత్ అసోసియేషన్



ఆధ్వర్యంలో నవరాత్రి గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. విగ్రదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శానాల యుగంధర్ రెడ్డి, అన్న ప్రసాదం దాత నూక శైలేష్‌లు పూజల్లో పాల్గొని శుక్రవారం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ అసోసియేషన్ సభ్యులు కొత్తకొండ అరవింద్, పల్స సైదులు, ఎస్.కృష్ణ, బెల్లీ పవన్, పల్స శివ, కొత్తకొండ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు గంటా జానయ్య, శానాల సైదిరెడ్డి, పలస లింగయ్య, క్షణాల ఉపేందర్ రెడ్డి మన్యం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

***కోదాడ :*** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం



అభినందనీయమని మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తువరపు పాండురంగారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ 17వ వార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తవరపు పాండురంగారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తినేని హనుమంతరావు, భూసాని మల్లారెడ్డి, హరి ప్రసాద్, కేతిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాసరావు, మల్లికార్జున్, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వల్లూరి సుబ్బారావు, అఖిల్, పత్తిపాక కృష్ణ, పవన్ రెడ్డి, అజయ్, సాయి, మాధవరావు, ఉప్పగండ్ల శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



***భువనగిరి :*** భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో అయోద్య యూత్ అసోసియోషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం మహ అ్నదానంను నిర్వహించారు.ఈ మహ అన్నదానంనకు ముఖ్య అతిధులుగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మహ అన్నదాన కార్యక్రమమును ప్రారంబించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాటలాడుతు ఈనెల 16వ తేదిన గణేష్ నిమజ్జన కార్యక్రమము భువనగిరిలో కలదని, అందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో కర్ణాకర్,పరశురాం,కేర శివ, నాగేందర్ పాల్గోన్నారు.



***భువనగిరి :*** మండల పరిదిలోని నమాత్‌పల్లి గ్రామములో వెలసిన స్వయంబు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శనివారం గౌస్‌నగర్ గ్రామానికి చెందిన నల్లలమాస కుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమమును నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమమును లక్ష్మినరసింహ స్వామి ఉపాసకులు బత్తిని రాములుగౌడ్ హజరై అన్నదాన కార్యక్రమమును ప్రారంబించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఆలయంలో భక్తులు శనివారం అన్నదాన కార్యక్రమమును నిర్వహించడం చాలా మంచి శుభ పరిమాణం అని అన్నారు. అభినందనీయం అని అన్నారు. ఈ లక్ష్మి నరసింహ స్వామి దర్శనం ఒకసారి జరిగితే సుదర్శన హోమం జరిగినంత ఫలం లభిస్తుందని తెల్పారు. భక్తులు కోరిన కోర్కెలు తీరుతాయని తెల్పారు.ఈ కార్యక్రమములో ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ,మాద నరేష్,చిర్కా సుదర్శన్ రెడ్డి,నల్లమాసు దానయ్య గౌడ్, ఉపేందర్, నరసింహ,పోసి రెడ్డి,హరినాథ్ రెడ్డి,బత్తిని వెంకటేష్ గౌడ్,భక్తులు పాల్గోన్నారు.

***భువనగిరి :*** భువనగిరి పట్టణంలోని గంజ్ మార్కెట్‌లోని శ్రీ స్వామి వివేకానంద



యూత్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం అన్నదానం కార్యక్రమమును నిర్వమించారు.ఈ సందర్బంగా స్దానిక ఎమ్మేల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పాల్గోన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమమును ప్రారంబించారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిసిసి గెలిగెట్ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్,17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్,భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెన్న మహేష్,గాదె శ్రీనివాస్ పాల్గోన్నారు.

***నల్గొండ అర్బన్ :*** శనివారం  విద్యానగర్ పార్కులో మున్సిపల్ చైర్మన్ బుర్రి



శ్రీనివాస్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి డి.ఎస్.పి శివరాం రెడ్డి, సిఐ డానియల్, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ వినాయక నవరాత్రులు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి ఎలాంటి  అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్నారు. అలాగే సోమవారం జరగబోయే గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి నిమజ్జనం జరుపుకోవాలని ప్రజలను కోరారు. గణేష్ మండపం వద్దకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ కవిత దంపతులు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో వీర రెడ్డి దంపతులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పంతులు శ్రీనివాసులు, ఉదయ్ కుమార్, చకిలం వేణుగోపాలరావు, భూపాల్ రెడ్డి సిహెచ్ శ్రీరాములు, వెంకటేశ్వర్లు మేడ మోహన్ రెడ్డి, సంధ్యారాణి, వీణరెడ్డి, అలివేలు, సావిత్రమ్మ, టీ.పద్మ రజని, రేణుక, గాయత్రి, తుమ్మల పద్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

***పాలకీడు :*** మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నేడు ఎనిమిదవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్.వి.సుబ్బారావు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని అన్ని దానల్లో కల్ల అన్నదానం చాలా గొప్పది అని ఈ గణేష్ విగ్రహం వద్ద ప్రెండ్స్ యూత్ కులమతాలకు అతీతంగా ఘ్నేశ్వరుడి పండుగ జరుపుకోవడం చాలా గొప్పదన్నారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు తీసుకొని స్వామివారికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి తదుపరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జాన్‌పహాడ్ ప్రెండ్స్ యూత్, గ్రామ ప్రజలు,  పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



చివ్వెంల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ సమక్షంలో ఘనంగా మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామిరెడ్డి దామోదర్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని సూర్యాపేట నియోజకవర్గంలో తిరుగులేని మహానుభావుడిగా ఎల్లకాలం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ విగ్రహం దగ్గర తోట శైలజ, నర్సయ్య ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నుకల సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ జహీర్ భాయ్, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సుంకరి ఉపేందర్, గుండు నరసింహారావు, కొనకంచి మల్లయ్య, పెద్ది అంజయ్య, వీరబోయిన వీరయ్య, కొప్పు సైదులు, అశోక్, శ్రీనివాస్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిజమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి



అని మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పిటిసి చింతమల రమేష్ లు అన్నారు..శనివారం మండల పరిధిలోని చివ్వెంల మండల కేంద్రంలోని రామిరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం పలు గ్రామాల్లో వినాయకుల విగ్రహాల వద్ద జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గెలిచిన ఓడిన జనం సమస్యలపై నిత్యం పోరాడే మనిషి దామోదర్ రెడ్డి అని తెలిపారు. నిత్యం పేద ప్రజల కోసం తపనపడే వ్యక్తిని అన్నారు. శ్రీరామ్ సాగర్ జలాల సూర్యాపేటకు తెప్పించడంలో ముఖ్యపాత్ర దామోదర్ రెడ్డి దేనని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు జాఫర్, ఎల్క నర్సిరెడ్డి, అమ్మయ్య, కొనతం అప్పిరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**<u>నూతనకల్ :</u>** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో యువజన కాంగ్రెస్



ఆధ్వర్యంలో మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామ యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామోదర్ రెడ్డి ఇంకా ఎన్నో మంచి పదవులు పొందాలని, ప్రజలకు ఎంతో సేవ చేయాలని,వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య గౌడ్, నాయకులు పసుల రవి యాదవ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్,నారగాని ఏక స్వామి గౌడ్, జలగం గౌతమ్ గౌడ్, కొంగల నరేష్ యాదవ్, లింగాల గోపి గౌడ్, అనంతుల నాగయ్య, లింగాల మల్లేష్, లింగాల సందీప్, రాజు, ప్రశాంత్, గణేష్, గుర్రం వాసు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనం సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.సృజన కుటుంబ సమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు నిడమనూరు కోర్టు న్యాయమూర్తి అపూర్వ రవళి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను, ప్రధాన జల విద్యుత్ కేంద్రాన్ని, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. ఆపైన బుద్ధవనం చేరుకొని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం మహాస్థూపాన్ని, బుద్ధ చరిత వనం సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణలోని బౌద్ధ సందర్శన ప్రదేశాలలో ప్రథమంగా నిలుస్తుంది అన్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు నిడమనూరు కోర్టు సూపర్ ఇంటినెంట్ చంద్రశేఖర శర్మ, స్థానిక ఎస్ఐ సంపత్ గౌడ్, ఆర్ఐ దండ శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# మచ్చ సత్తయ్య మృతదేహానికి నివాళులర్పించిన గొంగిడి సునీత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో నిన్న రాత్రి మరణించిన కురుమ సంఘం అధ్యక్షులు మచ్చ సత్తయ్యకి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ వీరితో పాటు యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య మిట్ట వెంకటయ్య ఇమిడి రామిరెడ్డి కుండే క్రాంతి కవిడే మహేందర్, కుండే శ్రీశైలం, జగమ్ యాదగిరి అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐని కలిసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ యుగంధర్ గౌడ్‌ను వలిగొండ కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, ఎమ్మే లింగస్వామి, దయ్యాల వినోద్ కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ




కోదాడ, మేజర్‌న్యూస్ : వరద బాధితులకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు మేము సైతం అం టూ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులచే శనివారం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.విరాళాల కొరకు తమ వద్దకు వచ్చే విద్యార్థులకు సహకరించాలని కోరారు. సేకరించిన విరాళాల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహాయా నిధికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాకు

# బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మలిదశ ఉద్యమ నేత స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని, జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని జిట్టా అభిమాని వంశీ రాజ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశ రాజధానికి చాటి చెప్పారని, ఉద్యమం కోసం ఆయన ఆస్తులను ధారపోశారని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాను బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చడానికి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కోరారు.

# 25 కేజీల లడ్డూను డ్రాలో దక్కించుకున్న భక్తుడు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని విజయ గణపతి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పాల్గొని ప్రారంభించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా స్వామివారి 25 కేజీల లడ్డును క్రితిక్ అనే భక్తుడు దక్కించుకున్నారు. అదేవిధంగా అన్నదానం సందర్భంగా స్వామివారి 12 కేజీల లడ్డును పట్టణంలోని ఓరుగంటి నారాయణ, ధనలక్ష్మి అండ్ సన్స్ జువెలరీ షాప్ నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్‌లు 18,116 రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు.అనంతరం అదే లడ్డును భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ గణపతి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# స్థానిక సంస్థ గత ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**– చినుకని మల్లేష్ యాదవ్**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలం, కొయ్యలగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం బిజెపి మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేయాలని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం, దేశ సర్వతోముఖ అభివృద్ధి కోసం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అలుపెరగకుండా పనిచేస్తున్నారని మండలంలో అన్ని గ్రామాలలో ఎక్కువ సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం అయ్యేవిధంగా బూత్ స్థాయి కార్యకర్తలు, మండల,జిల్లా,రాష్ట్ర పదాధికారులు పార్టీ అభిమానులు శక్తి వంచన లేకుండా కృషిచేసి స్థానికంగా జరగబోయే ప్రతి ఎన్నికలలో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమనగోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కైరంకొండ అశోక్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు నూనె మాధవి యాదవ్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కంది లక్ష్మారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ, ఓబిసి మోర్చా జిల్లా కోశాధికారి రాధారపు సత్తయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మిర్యాల రవి,కడవేరి పాండు, మండల ప్రధాన కార్యదర్శి లగోని పాండు,కార్యదర్శి తాటి శ్రీను, కోశాధికారి తేలుకుంట్ల శ్రీధర్ యువర్ మోర్చా అధ్యక్షులు పబ్బు వంశీ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాయితి ముత్యాలు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆల్మసిపేట గౌతమ్, భూత అధ్యక్షులు ఎన్ నరేష్, జే పాండు,రఘురాం, శ్రీనివాస్, వెంకటేష్, పరమేష్, భరత్, సంజీవ, శరత్, సాయి, శివ, సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలిటికల్ సైన్స్‌లో డాక్టరేట్ పొందిన గిరిజన బిడ్డ

**కేతావత్ రవీందర్ నాయక్‌కు ఘన సన్మానం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు**



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరడుగోమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ రవీందర్ నాయక్ కాకతీయ యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందినందుకు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదు అని మొక్కవోని ధైర్యంతో బీద కుటుంబంలో జన్మించిన వ్యక్తి రవీందర్ నాయక్ తెలంగాణ మలి ఉద్యమంలో క్రియాశీలకంగా తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా పనిచేసి ఉన్నత స్థాయిలో డాక్టర్ పట్టా పొంది పేద ప్రజలకు, సమాజానికి, సంఘానికి, సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ అన్ని వర్గాలకు సేవ చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి చంద్రమౌళి, కూరెళ్ళ కృష్ణ చారి, గౌరోజు బ్రహ్మచారి పాల్గొన్నారు.

# శ్రీ రాందేవ్ మొబైల్ షోరూంను ప్రారంబించిన చైర్మన్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని స్దానిక వినాయక చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాందేవ్ మొబైల్ షోరూంను భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు చేతుల మీదగా ప్రారంబించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాటలాడుతు ముందుగా షోరూం ప్రొపరైటర్ భరత్ పటేల్‌కు శూభాకాంక్షలు తెల్పారు. అనంతరం నాణ్యమైన ఎలక్ట్రానిక్స్ వస్తువులను అమ్మాలని, వినియోగదారుల మన్ననలను పోందాలని సూచించారు. ఈ కార్యక్రమములో షోరూం ప్రొపరైటర్ ప్రకాష్ పటేల్,రమేష్ పటేల్, కృష్ణ, నాయకులు గొర్రెంకల శివ శంకర్, ఎక్బాల్ చౌదరి, అనీఫ్ మేమాన్ తదితరులు పాల్గోన్నారు.

# మహేశ్ కుమార్ గౌడ్‌ను కలసిని మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమీటి అధ్యక్షులుగా ఇటివల నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే డా॥కుడుదుల నగేష్. ఈ సందర్బంగా మహేష్ కుమార్ గౌడ్‌కు శూభాకాంక్షలు తెల్పారు.

# వరద బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ



కోదాడ, మేజర్‌న్యూస్ : వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, వంటిపులి వెంకటేశ్ లు పిలుపునిచ్చారు. శనివారం కోదాడ పట్టణంలోని 29 వ వార్డులో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు ఇటీవల వచ్చిన వరదలతో ఇండ్లు మునిగి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు స్థానిక కౌన్సిలర్ వంటి పులి రమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని గడప, గడపకు తిరిగి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి**



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా దేవరకొండ మండలం శనివారం నిర్వహించమన్నారు నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టెందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్ధ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి దేపా సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్, సిపిఐ కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి, బోల్లె శైలేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, కిన్నెర యాదయ్య, నీలా వెంకటయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, రవి, బృందం, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్, సిపిఐ మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, శాఖా కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల లక్ష్మిని సన్మానించిన మాజీ సర్పంచ్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ విద్యార్ది ఉద్యమంలో కీలకమైన పాత్ర మహించిన విద్యార్ది బాల లక్ష్మిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి బీసీ కమీషన్ సభ్యురాలుగా నియమించడంతో భువనగిరి మండల నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ స్వామి ఆద్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు.

# ఘనంగా నవరాత్రి ఉత్సవాలు, అన్నదానాలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ ప్రజల సంక్షేమం, లోక కళ్యాణం కాంక్షిస్తూ రాణి రుద్రమ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ చందన స్కూల్ పక్కన గణేశుడి మండపం ఎదురుగా వేదమూర్తులతో, శాస్త్రోక్తంగా యజ్ఞం నిర్వహించారు. రాణి రుద్రమ కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత శ్రీనివాస చారి, కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు చేపట్టిన అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ప్రారంభించారు. కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, తాడూరి శిరీష పరమేష్, గాంధీ గ్లోబల్ రాష్ట్ర నాయకులు కేవీబీ కృష్ణారావు, ఉజ్జిని మంజుల, స్థానిక ప్రముఖులు బొంగు జంగయ్య, మోగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, ఉడుగు మల్లేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, సామిడి రాఘవరెడ్డి, అందోజు నాగభూషణం, డాకోజీ లక్ష్మీనారాయణ, పాక చిరంజీవి, గోశిక నరసింహ, బోరం ప్రకాశ్ రెడ్డి, పర్ని శివారెడ్డి, మాజీ సర్పంచులు భాతరాజు సత్యం, ముద్ధం సుమిత్ర, సత్తయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బత్తుల శంకర్, అన్నదాన పోషకులు డాక్టర్ శ్వేతా ప్రియాంకబి సుధీర్, దాసోజు సంపూర్ణ చారిబిసంధ్య, దుర్గాప్రసాద్ సౌజన్య, విగ్రహ దాత పుట్ట సైదులు రమణ, రాణి రుద్రమ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పద్మ, రజిత, అరుణ, ఉష, రాజశ్రీ, నవ్య, ఉమ, నీరజ, సంధ్య, వాణి, సరిత, లావణ్య, పారిజాత, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మండలంలోని దాచారంలో గ్రామంలో వివిధ చోట్ల ప్రతిష్టించిన



వినాయకుల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్ర మాలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్నె జ్యోతి వీరేశం పాల్గొన్నారు. దాచారం గ్రామ ప్రజల పై దేవుని కృప ఉండాలని, అందరు బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మోత్కూర్‌లోని అన్నెపు వాడలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ జిల్లా నాయకుడు నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



**వలిగొండ :** మండల పరిధి లోని గాయత్రి పాఠశాలలో వినాయక నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శనివారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ మండలానికి నూతన ఎస్సైగా విచ్చేసిన వి.యుగేందర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించి విద్యార్థిని విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువు కొని పాఠశాలకు పేరు తీసుకు రావాలని అంతేకా కుండా విద్యార్థిని విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆ గణనాథుని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ అనురాధ, పడమటి మురళీధర్ రెడ్డి, కొత్త బిక్షపతి, పాలకుర్ల వెంకటేశం, భీమిడి కవిత, గుండ్ల రమ, దయాకర్, రెబ్బ మల్లికార్జున్ పాల్గొన్నారు.

**మునుగోడు :** మండల కేంద్రంలోని హనుమాన్‌నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో



భాగంగా శనివారం బిజెపి అధికార ప్రతినిధి జిల్లా మాదగోని నరేందర్ గౌడ్ దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పండితులు ఆశీర్వదించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో జిట్టగోని బాలకృష్ణ దంపతులు, పందుల రాజు దంపతులు, గోలి పండు, వెంకటేశ్వర్లులు, కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** నల్గొండ పట్టణంలో శివరాంనగర్ సెంటర్‌లో శ్రీ వరసిద్ధి వినా



యక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిచిన గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమం లో పాల్గొని అనంతరం అన్న ప్రసాదం ప్రారంభించడం జరిగింది. బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి.

**నాగార్జునసాగర్ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గల 5వ వార్డు నందు 28వ




ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయపురి టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బీసన్న, సబ్ ఇన్స్‌పెక్టర్ సంపత్ గౌడ్. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గల 5వ వార్డు నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన విజయపురి టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బీసన్న, టౌన్ సబ్ ఇన్స్‌పెక్టర్ సంపత్ గౌడ్. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పత్తి రాంబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు కండక్టర్, రాముడు, రమేష్ జీ, ఖాసిం, తేజ, శివ, ప్రవీణ్, సురేష్, నాగుర్, పృథివి, మార్కండే, కిరణ్, భరణి, నవీన్, నాని, సాయి, గణేష్, క్రిష్ణ, బాలాజీ, కార్తీక్, చింటూ, అఖిల్, గురు, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నిదాన్



పల్లి గ్రామంలో ప్రతిష్టాపన చేసిన గణపతి విగ్రహాల వద్ద, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శోభనాద్రి పురం గ్రామానికి చెందిన బొడిగే నరేశ్ కుమారుడి డోలహెూరణ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన గుంటి బాలనర్సింహ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి బాలనర్సింహ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు మండ లంలోని ఇంద్రపాల్ నగరం గ్రామానికి చెందిన పగుడాల సత్యనారాయణ, వరి కుప్పుల మల్లమ్మ, నల్ల బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు, నకిరే కల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామానికి విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన గర్దాసు సత్తయ్య అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని పరామ ర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పూస బాలమణీ నర్సింహా, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వేంకట్ రాజిరెడ్డి, నాయకులుగోదాసు పృథ్వీ రాజ్, గుత్తా నర్సింహ్మారెడ్డి, ఎండి అక్రమ్, కూనూరు సాయి కూమార్ గౌడ్,ఎండి జమీర్ధోన్, కోండ బుచ్చిబాబు, పెద్ద బోయిన వెంకటేశం,కోట సుధాకర్ వర్కల మొగులయ్య, కోండ మల్లేశం పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా వినాయకునికి గ్రామ గ్రామాన,





గల్లిగల్లిలో ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహిస్తున్నారు. మాల్ బస్టాండ్ ఎదురుగా ఉన్న మణికంఠ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం అన్నప్ర సాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ అంగి రేకుల గోవర్ధన్ పాల్గొన్నారు. యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానిం చారు. కమిటీ సభ్యులు, రాము, భరత్, రామస్వామి, జీ.రాజు, జి.సాధన శ్రీనివాస్ రెడ్డి, బావర్జి, తిరుపతయ్య, రాయిని దనయ్య, స్వర్గీయ అయ్యప్ప గురుస్వామి ఇడుకుల్ల ఎట్టయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. శ్రీ మహాగణపతి యూత్ అసోసియేషన్ గోడకండ్ల గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు బాజపెల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్ దంపతులు గణపతికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, కే.యాదయ్య, స్టార్ టీవీ ఆంజనేయులు, ఏ.నరసింహ, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు ఉన్నారు. కురుమేడ్ ఎక్స్ రోడ్‌లో ఏర్పాటుచేసిన గణపతికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతిరోజు పూజా కార్యక్రమంలో పాటు తీర్థప్రసాదాలు అందజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కొండ సాయి తెలిపారు. ఉమాపురంలో వినా యకునికి పూజా కార్యక్రమంతో పాటు రాత్రి అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాంటెస్టెంట్ సర్పంచ్ పి.రాజు తదితరులు ఉన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు భక్త ప్రజలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల ఉన్నత చదువుల లక్ష్యసాధనకు ఆ భగవంతుడు ఎల్లప్పుడు తోడ్పాటు అందించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యములను సమర్పించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని,విద్యార్థులు భక్తి భావనను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న గౌడ్, మతిన్, యశ్వంత్, రాజేశ్వరి, సౌమ్య, రాజేశ్వరి, మౌనిక, నవ్య, సునీత, అనూష, ప్రియాంక, హేమలత ప్రియాంక, పావని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### పాఠశాలలో మూత్రశాల నిర్మాణాన్ని ధ్వంసం చేసిన వ్యక్తుల పై

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుద్దేటి చిన్న వెంకన్న



చివ్వెంల, మేజర్‌న్యూస్ : చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో నిర్మాణం లో ఉన్న మూత్రశాల ను, నీటి ట్యాంకు, నల్లాలను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు శనివారం పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలలో నిర్మాణంలో ఉన్నటువంటి పనులను నాణ్యత లోపం జరుగుతుంది. ఇట్టి నిర్మాణం చేసే వారు ప్రభుత్వ ప్రామాణికాల ప్రకారం పని చెయ్యకుండా ఉన్నటువంటి బడ్జెట్ ని వినియోగించుకొని వారి ఇష్టానుసారంగా గత కొన్ని నెలలుగా ఇట్టి పనిని జాప్యం చేస్తూ పిల్లలు మలమూత్రలు దుర్వాసన వస్తున్నా కూడ బయటకు పంపే ప్రత్యమ్నాయ మార్గం చేయకుండా ఉపాధ్యాయులను, మరియు పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ సదరు గుత్తేదారు తమ ఇష్టనుసారంగ వ్యవహారిస్తున్న వైఖరిని ఇట్టి సమస్య పై ఏఇతో మాట్లాడగ వారు ఏపిఎంని కలవమనగ ఈ నెల 18వ తారీకున వస్తా అని కోరడమైనది కానీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అయితున్నందున అతి త్వరలో పరిష్కారం చేయాలనీ కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు శిగ విరస్వామి, తెలంగాణ యువజన సంఘం చివ్వేంల మండల అధ్యక్షులు చెరుకు నగేష్,అనంతుల ఆంజనేయులు, గుయ్యం ఆనంద్, ఈరేబోయిన శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ లక్ష్మమ్మ

### రిటైర్మెంట్ సభలో ఎంఈఓ గురువరవు



నాంపల్లి, మేజర్‌న్యూస్ : నాంపల్లి మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్‌గా ఆలేటి లక్ష్మమ్మ పనిచేసే రిటైర్మెంట్ కావడంతో పాఠశాల ఆవరణలో శనివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా నాంపల్లి మండల విద్యాధికారి గురువరవు హాజరై మాట్లా డుతూ ఆలేటి లక్ష్మమ్మ పసుమూరు పాఠశాలలో చేసిన సేవలు మరువలేనివని అన్నారు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు నక్క యుగేందర్, జింకల సత్యనారాయణ, కే.అరుణ్ కుమార్, నల్లపు యాదగిరి, ఎస్.కె.ఫాతిమా నిర్మల రమేష్ యాదయ్య, విద్యార్థులు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకట్ రాహుల్ జన్మదిన వేడుకలు

నిడమనూరు, మేజర్‌న్యూస్ : నిడమనూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రాహుల్ పుట్టినరోజు సందర్భంగా శనివారం నిడమనూరు మండల వ్యాప్తంగా పలు పార్టీలకు చెందిన నాయకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయా గ్రామాలలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

### రైతు కథల పై పరిశోధన చేసి

# డాక్టరేట్ అందుకున్న రైతుబిడ్డ



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామచర్ల మండలం కల్లేపల్లి గ్రామ నివాసి అయిన కుక్కల కార్తీక్ ఖమ్మం ఎస్.ఆర్.బి.జి.యన్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ సన్‌రైస్ యూనివర్సిటీ రాజస్థాన్ నుండి డాక్టరేట్ పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ మమ్మద్ జకీరుల్లా తెలియజేశారు. ప్రపంచ ప్రతిష్టాత్మకమైన ఆంధ్రా విశ్వ విద్యాలయం, విశాఖపట్టణం ప్రొఫెసర్ అయిన గజ్జా యోహాన్ బాబు పర్యవేక్షణలో " రైతు కథలలో సామాజిక దృక్పథం అనుశీలన" అను అంశం పై పరిశోధక గ్రంథాన్ని సమర్పించినందుకు గాను డాక్టరేట్ పొందారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగి ప్రభుత్వ విద్యా సంస్థల లోనే విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు.

# మదర్ డైరీ ఛైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : మదర్ డైరీ చైర్మన్‌గా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన పాల సంఘం చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడు తూ పాడి రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి అన్నివేలల అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల 'ఐలయ్య, భువన గిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీ వరెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# బిజెపి పార్లమెంట్ స్థాయి సభ్యత్వ నమోదు పై సమీక్ష

### - పాశం భాస్కర్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః బిజెపి పార్లమెంట్ స్థాయి సభ్యత్వ నమోదు పై సమీక్ష సమావేశంను భువనగిరి పట్టణంలోని మద్ది నరసింహరెడ్డి గార్డెన్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా శాసన సభ్యులు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ అభయ పాటేల్ హజరైనారు. అనంతరం మాటలాడుతు మండలాల వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెల్పారు. ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ తీసుకోనే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. కార్యకర్తలు, నాయకులు బూతు స్థాయిలో సభ్యత్వ కార్యక్రమములో పాల్గోని అధిక సభ్యత్వాలు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు,మాజీ ఎంఎల్‌సి సభ్యత్వ ప్రముక్ రామచంద్ర రావు, జిల్లా సభ్యత్వ ప్రబారి చాడా శ్రీనివాస్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, నారాయణరెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా తదితరులు పాల్గోన్నారు.



# గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ ఛైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక

### - అభినందనలు తెలిపిన మంత్రి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గుడిపాటి మధు సూదన్ రెడ్డి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎనికైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ, శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కాగా గుడిపాటి మధుసూదన్‌తో పాటు మిగతా డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచి ఆరుగురిని డైరెక్టర్లుగా అత్యధిక మెజార్టీ గెలిపించుకొని ఈరోజు ఛైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్‌ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడినల్లగొండ -రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు, అదేవిధంగా మదర్ డైరీ చైర్మన్‌గా మధుసూదన్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు, డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గెలిచిన ఐదు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీకు, ఎమ్మెల్సిలకు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు, మండల, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు, తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# యాదాద్రి ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన పూజలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకుని శనివారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వివిధ విభాగాల నుండి. 28,56,662 ఆదాయం సమకూ రిందని ఆలయ అధికారులు తెలిపారు.

# కాస్మెటిక్ చార్జీలు అందేదెన్నడు ?

## కేజీబీవీ విద్యార్థుల వేదన



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : అనాథలు, తల్లిదండ్రి లేని, పేద, మధ్యతరగతి, చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులకు వసతి, విద్యా బోధన అందించేందుకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. పూర్తి రక్షణతో కూడిన ఉత్తమ విద్యా బోధన అందుతుండటంతో ఇందులో చదువుకునేందుకు పిల్లలు ఉత్సాహం కనబరుస్తున్నారు. ఆరవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఒక్కో తరగతిలో 40 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రవేశం పొందారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 27 విద్యాలయాలు ఉన్నాయి. 7352 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు దాటినా వారికి కాస్మెటిక్ చార్జీలు ఇప్పటివరకు విడుదల కాలేదు. ఇక్కడి పిల్లల్లో అత్యధిక శాతం ఆర్థికంగా వెనుకబడిన వారే 6- 12 తరగతుల వరకు విద్యా బోధన జరుగుతుంది. గతంలో ఆరోగ్య కిట్లను మూడు నెలలకొసారి అందించేవారు. అందులో అన్ని రకాల సామాగ్రి ఉండేది. అయితే గత ప్రభుత్వం వాటి సరఫరా నిలిపివేసింది. నెలకు రూ. 100 చొప్పున అందించేందుకు చర్యలు తీసుకుంది. దీనికి సంబంధిత విద్యార్థునుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ డబ్బులు సరిపోకున్న ఎలాగోలా నెట్టుకోస్తున్నారు ప్రస్తుతం వాటి మంజూరు కోసం విద్యార్థులు ఎదురు చూపులు చూసే పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారులు స్పందించి పిల్లలకు కాస్మెటిక్ చార్జీలు అందేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్

# దాసును కలిసిన రామన్నపేట మీడియా మిత్రులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ దాసును శనివారం రామన్నపేట జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కొండ మల్లేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రుద్రాల శ్రీరాములు, లవణం ఉపేందర్, నడిగోటి నగేష్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మంజూరు పత్రాలు అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభయహస్తం మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మంజూరు పత్రాలను శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయితీ కార్యదర్శి పుష్పరెడ్డి, రేషన్ డీలర్ జంగిలి సంతోష నాగరాజు ఎంపికైన లబ్ధిదారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఈర్ల సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం మహేష్, వర్రే సింహాద్రి తది తరులు పాల్గొన్నారు.

# వరద బాధితులందరికీ న్యాయం చేయాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కోదాడ పట్టణంలోని పలు వార్డులలో అదేవిధంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వార్డులలో వరద నీటి కారణంగా ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి ఆస్తి నష్టం ధన నష్టం జరిగిన బాధితులందరికీ సమన్యాయం చేయాలని, సహాయం చేయడంలో రాజకీయాలు చూడవద్దని శనివారం ఒక ప్రకటనలో గిఫ్ట్ చేశారు. నిత్యవసర వస్తువులకు కూడా ఇబ్బందికరంగా ఉన్న వరద బాధితులకు ప్రభుత్వ అధికారులు ఎంక్వయిరీ కి వచ్చి ప్రజాప్రతినిధుల ప్రాబల్యంతో కొంతమంది బాధ్యతలను గుర్తించి మిగతా వారిని గాలికి వదిలేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విపత్తుల సమయంలో చిల్లర రాజకీయాలు చేయకుండా పాలకవర్గం ప్రభుత్వ అధికారులు వెంటనే వరద బాధితులు అందరికీ న్యాయం చేయాలని కోరారు.

# 17వ తారీకు తెలంగాణ విమోచన దినం జరపాలి

## న్యూ డెమోక్రసీ

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సెప్టెంబర్ 13-17న 50వేల సరిహద్దు సైన్యం నిజాం సంస్థానానికి ప్రవేశించింది. యూనియన్ ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. నిజాం సంస్థానాన్ని యూనియన్‌లో కలిపేందుకు ఈ చర్య అని పేర్కొన్నది. దీనికి పోలీస్ యాక్షన్ అని పేరు పెట్టింది. వాస్తవానికి విరుద్ధంగా యూనియన్ ప్రభుత్వం పేర్కొన్నది. నిజాం సెప్టెంబర్ 17న లొంగిపోయాక తిరిగి సైన్యం వెనుకకు తీసుకురావాలి. అలా కాకుండా మూడు సంవత్సరాలు ఇక్కడే మకాం పెట్టింది. నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కొద్ది సంవత్సరాలుగా సాయుధ పోరాటాన్ని సాగించింది. నిజాం అనుకూల జమీందారులకు, జాగిర్దారులకు, దేశముఖ్‌లకు, రజాకారులకు వ్యతిరేకంగా అవిశ్రాంతంగా తమ ప్రాణాలను బలిపెట్టి పోరాడారు. ఈ పోరాటంలో 2000 మంది విప్లవ యోధులు అమరత్వం చెందారు. అనేక విజయాలు సాధించారు. 10 లక్షల ఎకరాల భూమిని నిజాం ప్రభుత్వం నుండి ప్రజలు స్వాధీనం చేసుకున్నారు. 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పుకున్నారు. ఈ పోరాటం మూలంగా నిజాం నడుములు విరిగిపోయినాయి. అశక్తతతో ఉన్న నిజాంను కూల్చడానికి సైన్యం ఆవశ్యకత లేదు, కానీ యూనియన్ ప్రభుత్వం నిజాం ఆగడాలని అరికట్టాలనే పేరిట కమ్యూనిస్టులే లక్ష్యంగా కుట్రపూరితంగా సైన్యంతో ప్రవేశించింది. నిజాం లొంగిపోయాక తిరిగి సైన్యం వెళ్ళిపోకుండా కమ్యూనిస్టులపై, ప్రజలపై వారు సాధించిన విజయాలపై క్రూరమైన దాడి చేశారు. నిజాం 2000 మందిని పొట్టన పెట్టుకుంటే పటేల్ సైన్యం 3000 మందిని ఊచకోత కోసింది. గ్రామాల నుండి పారిపోయిన జమీందారులను గ్రామాలకు తిరిగి రప్పించింది. ప్రజల స్వాధీనంలో ఉన్న భూములను తిరిగి వీరి వశం చేసింది. ఈ విధంగా నిజాం కంటే యూనియన్ సైన్యం తెలంగాణ ప్రజలకు తీవ్ర ద్రోహం చేసింది. అందుకే సెప్టెంబర్ 17న జరిగింది ముమ్మాటికి విద్రోహమే. ఈ విద్రోహాన్ని దాచి పెడుతూ, వారి రాజకీయ కోణం నుండి సెప్టెంబర్ 17ను విమోచనని, నేడు జరపాలని బిజెపి నిర్ణయం, మత ఉన్మాద చర్యలను ప్రేరేపించడానికే,ఇప్పటికే దేశంలో ఆ వైపున తన ఫాసిస్టు చర్యలు వేగంగా పెంచుతుంది. టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ తదితర ప్రాంతీయ, జాతీయ పార్టీలన్నీ విద్రోహ దినాన్ని దాచిపెడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 17న విద్రోహ దినంగా జరపాలని సీపీఐ(ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ కోరుతున్నది.

# నేడే ఉచిత వైద్య శిబిరం

## శివ సాయి క్లినిక్‌లో టేలి మెడిసిన్ సేవలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఉచిత వైద్య శిబిరాలను సమీప వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ ఎక్స్ పర్ట్ టేలి మెడిసిన్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం నాడు మాల్ వెంకటేశ్వరనగర్‌లోని శివ సాయి క్లినిక్‌లో ఉదయం 10 గంటల నుంచి 1 వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# జిట్టాకి కొవ్వొత్తులతో ఘన నివాళి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో శనివారము తెలంగాణ ఉద్యమనేత కలియుగ భగీరథుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆత్మ శాంతి చేకూరాలని పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సుమారు 200 మంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వాకిటి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల నరేష్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గుర్రం శ్రీధర్ రెడ్డి, వంగూరి స్వామి, నాంపల్లి రవీందర్ రెడ్డి, ఫకీర్ దేవేందర్ రెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి, గొంగిడి వెంకటరెడ్డి, వాకిటి జంగారెడ్డి, మర్రి బుచ్చిరెడ్డి, గుర్రం బాల్ రెడ్డి, మద్ది తాశ్వంత్ రెడ్డి, దోసపాటి అంజయ్య, దోసపాటి రవి, వంగూరు మల్లేష్, వంగూరి రవి, కందుకూరు సైదులు, దేవేందర్ రజనీకాంత్, బాల్‌రాజ్, మధు, మల్లేష్, శివకుమార్, ప్రసాద్, లింగస్వామి, యాదగిరి, శ్రీనివాస్, ఉపేందర్, గోపి, నరసింహ, కృష్ణ, అనిల్, కొండల్ అభిమానులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరి పోరాట చరిత్ర ఆదర్శనీయం

## సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పోరాట చరిత్ర యువతకు ఆదర్శనీయమని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టులకు ఆదర్శవంతమైన నాయకుడని భారతదేశంలో మతోన్మాదాన్ని ఎండ కట్టడంలో సెక్యులరిజాన్ని కాపాడడంలో ముందు భాగాన నిలబడ్డాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ అనంతుల రాఘవులు గౌడ్, మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, సామ వెంకట్ రెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి, తొట్ల లింగయ్య, బాణాల విజయ రెడ్డి, ఉప్పుల వెంకన్న, గునిగంటి లింగయ్య, బత్తుల తిరుమలేశు, జటంగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్‌లను నిర్మూలించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాప్‌లను నిర్మూలించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చల్మెడ గ్రామంలో మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బెల్ట్ షాప్‌లు వద్దు అభివృద్దే ముద్దు అని ర్యాలీ నిర్వహించారు. అనంతరం బెల్ట్ షాపుల నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో బెల్ట్ షాపులు నడిపేవారు స్వచ్ఛందంగా బంద్ చేయాలని సూచిస్తూ లేనిచో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోరిక మేరకు అందరం కలిసికట్టుగా ఉండి బెల్ట్ షాపు లేని మునుగోడుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. బెల్ట్ షాప్‌లను నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధిలో భాగంగా ఎంఎల్ఏ 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, తాజా మాజీ ఎంపిపి కర్నాటి స్వామీ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పొలగోని సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, తాజా మాజీ సర్పంచులు మీర్యాల వెంకన్న, జాల వెంకన్న,సీనియర్ నాయకులు బాతరాజు సత్తయ్య, కొంకా శంకర్, కొంక సత్తయ్య, రాజయ, నరసింహ, యు.శ్రీరాములు, పగిళ్ళ యాదయ్య, సూరి లింగస్వామి రామకృష్ణ, లాలు, శంశుద్దీన్ నరసింహ, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యూనియన్ డైరెక్టర్‌గా తడక రమేష్

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూధాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్‌ను శనివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యూనియన్ సమావేశంలో రాష్ట్ర డైరెక్టర్‌గా నియమిస్తు రాష్ట్ర చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తడక రమేష్ ఆయనని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోఆపరేటివ్ బ్యాంకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

